
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 6 ఏప్రిల్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





'ఆసరా' నిధులు పంపిణీ

నెల్లూరు : మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను అందిపుచ్చుకొని చిరు వ్యాపారాల్లో రాణించాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కస్తూరిదేవి గార్డెన్స్‌లో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ఆర్ ఆసరా మూడో విడత రుణమాఫీ నిధులు పంపిణీ కార్యక్రమంలో ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి, జెడ్‌పి చైర్ పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి మంత్రి కాకాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మహిళలను ద్దేశించి మంత్రిమాట్లాడారు. జిల్లాలోని 34,440 గ్రూపులకు 826 కోట్లు మంజూరు చేసామన్నారు. రూరల్ పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి 2388 సంఘాల్లోని 21323 మంది మహిళలకు సుమారు రూ. 16.92 కోట్ల వారి ఖాతాలకు జమ చేస్తున్నట్లు చెప్పారు. రూరల్ మండలానికి సంబంధించిన 2388 సంఘాల్లోని 21323 మంది సభ్యులకు ఆసరా 3 వ విడత మొత్తం 16 కోట్ల 92 లక్షల 67 వేల రూపాయల చెక్కును మహిళలకు అందచేశారు. మెప్మా పిడి రవీంద్ర, ఆర్‌డిఒ మలోల ఉన్నారు.



దేశ సంపద కార్పొరేట్లకు ధారాదత్తం

బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 14 నుంచి వామపక్షాల ప్రచారం

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతుందని, బిజెపి ప్రభుత్వం అవలం భిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు ఈనెల 14 నుంచి జరిగే ప్రచార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వామపక్ష పార్టీలు పిలుపు నిచ్చాయి. సిపిఎం, సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బాలాజీనగర్ ప్రాంతంలోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలను, ప్రజాస్వామిక విలువలను, స్వేచ్ఛను కాలరాస్తుందన్నారు. ప్రశ్నించే గొంతులను దేశద్రోహ చట్టాల పేరుతో అణచివేతకు పాల్పడుతుందన్నారు. కార్మిక చట్టాలను కార్పొరేట్లకు అనుకూలంగా మార్పు చేయడమే కాకుండా ఆరుగాలంపాటు కష్టపడి నిద్రాహారాలు మాని వ్యవసాయం చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధరను ప్రభుత్వం కల్పించడం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ సంపదను, వనరులను అప్పణంగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నారన్నారు. అదాని,అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్న వైనాన్ని హిండెన్ బర్గ్ ఆధారాలతో బయటపెట్టినప్పటికీ పార్లమెం టులో ప్రధాని మౌనం పాటిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం బిజెపి విధానాలకు వంత పాడుతుందన్నారు. త్యాగాలు చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, నేలటూరు జెన్కో ధర్మల్ విద్యుత్ కేంద్రాన్ని ప్రయివేటీక రిస్తున్నారన్నారు. రాష్ట్రంలోని నౌకాశ్రయాలన్నింటిని అదానీ కంపెనీలకు అప్పణంగా అప్పచెబుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం - సిపిఐ చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ప్రజలు జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం మోహన్ రావు, మాదాల వెంకటేశ్వర్లు, చంద్ర రాజగోపాల్, కె.అజయ్ కుమార్ సిపిఐ నాయకులు వి.రామరాజు, సిరాజ్, రమణయ్య సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు జి నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ బి, పి శ్రీరాములు, పొట్టేపాలెం చంద్రమౌళి పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం, సిపిఐ నాయకులు

మానవత్వం మంటగలిసింది..!

కన్నబిడ్డను కతదేర్చిన తల్లి

పజాశక్తి-నెల్లూరు :మానవత్వం మంటకలిసింది.. కన్నతల్లే బిడ్డను కతడేర్చింది. ఈ అమానుష ఘటన నెల్లూరు నగరంలో మంగళవారం జరిగింది. ఇద్దరు బిడ్డలు ఆడపిల్లలు కావడం.. భర్తతో విడిపోయి జీవిస్తుండటం.. తనకు తోడుగా ఉంటున్న తల్లి లేకపోవడం.. వెరసి ఆ పిల్లల ఆలనా... పాలనా చూసు కోవడం కష్టంగా మారిన నేపథ్యంలో కన్నకూతురినే హత్య చేసిన మాతృమూర్తి కర్కశత్వం ఇదీ.. ఈ ఈ కేసు పూర్వాపరాలను బుధవారం బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి ఈ హత్యకు సంబం ధించిన వివరాలు వెల్లడించారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

నగరంలోని బాలాజీనగర్ ప్రాంతం, సర్వేపల్లి కాలువ ఒడ్డున కలుపూరి అనూష తన ఇద్దరు బిడ్డలతో నివసిస్తోంది. ఆమె నుంచి భర్త దూరంగా ఉంటున్నాడు. తన వద్ద బిడ్డలు ఉంటున్నారు. రెండు రోజుల కిందట ఇంట్లోని ఊయలలో నిద్రిస్తున్న లక్ష్మి హారిక (ఏడాదిన్నర వయసు) ఉన్న బాలికను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసి ఊయలలో బొమ్మను ఉంచారంటూ తల్లి కలుపూటి అనూష, భర్త మణికంఠ ఇద్దరు బాలాజీనగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసును ఎస్‌పి ఆదేశాల మేరకు నగర డిఎస్‌పి శ్రీనివాసులరెడ్డి పర్యవేక్షణలో బాలజీనగర్ పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. తొలుత కిడ్నాప్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. కేసు దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన పోలీసులు, అను మానంతో ఫిర్యాదు దారుని, మరి కొంతమంది వ్యక్తులను విచారించారు. ఆ విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఫిర్యాదుదారు అనూషకు ఇద్దరు ఆడ పిల్లలు కావడం, భర్తతో విడిపోయి జీవిస్తుండటం. తనకు తోడుగా ఉంటున్న తన తల్లి లేకపోవడంతో ఆ బిడ్డల ఆలనా... పాలనా చూసుకోవడం కష్టంగా మారింది. అదీ గాక తన ఉన్న చదువులకు ఇబ్బందిగా ఉండటంతో కన్నకూతురిని నిద్రిస్తున్న సమయంలో ఇంటి వెనుక ఉన్న సర్వేపల్లి కాలువలో పడేసింది ఏమి తెలియనట్లు తిరిగి వచ్చి నిద్రపోయింది. తెల్లారి తర్వాత తన పాప కనపడుట లేదని వాపోయింది. ఇంతలో వేరుగా ఉంటున్న భర్త వచ్చాడు. ఇద్దరూ కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సమగ్ర విచారణలో అనూషానే తన ఏడాదిన్నర వయసు కలిగిన చిన్నారి హారికను సర్వేపల్లి కాలువలో పడేసి నట్లు అంగీకరించింది. వెంటనే ఈతగాళ్ల సాయం తో పాప మృతదేహాన్ని బయటకు తీశారు. నింది తురాలిగా ఉన్న తల్లిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బాలాజీ నగర్ పోలీసు స్టేషన్ సిఐ నాయక్ పాల్గొన్నారు. ఈ కేసు విచారణలో ప్రతిభను కనపరిచిన ఎఎస్ఐ కె.వెంకటేశ్వర్లు, హెడ్‌కానిస్టేబుల్ కె.సుధాకర్, సిహెచ్ శివకుమార్, కానిస్టేబుల్స్ తిరుపతి, పి.పార్థసారథి అభినందించారు.



కేసు వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి, పోలీస్ సిబ్బంది

నేడు మల్లికార్జున్‌రావు బాధ్యతలు స్వీకరణ

న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గానికి అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మామిళ్లపల్లి మల్లికార్జున రావుతో పాటు నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. 2023-24 సంవత్సరం కందుకూరు న్యాయవాదుల సంఘానికి జరిగిన ఎన్నికల్లో మల్లికార్జున రావు అధ్యక్షుడిగా ఎస్ పవన్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా చెనికల రమేష్, జాయింట్ సెక్రటరీగా ముస్తాక్, రహంతుల్లా, లైబ్రేరియన్‌గా సిహెచ్ నాగేంద్రశర్మ, సీనియర్ ఎగ్జిక్యూటివ్ టి తిరుమల రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బాధ్యతలు స్వీకరిస్తారు. అధ్యక్షులుగా ఎన్నికైన మామిళ్ళపల్లి మల్లికార్జునరావు వలేటి వారిపాలెం మండలం పోలినేనిపాలెంలో 1969లో మామిళ్ళపల్లి రాములు, కొండమ్మ దంపతులకు జన్మించారు. 1995లో భార్‌కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్‌లో న్యాయవాదిగా నమోదయ్యారు. మల్లికార్జునరావు కందుకూరులో న్యాయవాది వృత్తి సివిల్, క్రిమినల్ కేసులు వాదిస్తున్నారు. రెండేళ్లుగా భార్ అసోసిషన్ జనరల్ సెక్రెటరీగా, ఎస్‌బిఐ ప్యానల్ అడ్వకేట్‌గా పనిచేశారు. విజయవాడలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. అవినీతి వ్యతిరేక పోరాటంలో కీలక భూమిక పోషిస్తున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మల్లికార్జున రావును నూతన కార్యవర్గాన్ని న్యాయవాదులు టి గోపాలకష్ణమూర్తి, కె.వి లక్ష్మీనారాయణ, బెజవాడ కష్ణయ్య, బచ్చుల మురళీకష్ణ, పి భాస్కరరావు, ఎం ప్రసాద్ రెడ్డి, సిహెచ్ హరికష్ణ, కె రాజశేఖర్ రెడ్డి, కె హరి కోటేశ్వరరావు, ఎస్ శ్రీనివాసులు, కే మల్లికార్జున రావు, వలేటి శ్రీధర నాయుడు, బి రోశయ్య, పి సంపత్ కుమార్, బివి శేషయ్య ,ఎస్‌కే శంషుద్దీన్ అభినందించారు.



ఎం మల్లికార్జున రావు

బ్రహ్మయ్యకు సన్మానం

ప్రజాశక్తి -కందుకూరు : ఇటీవల హైదరాబాదులో ప్రతిభా పురస్కారం అందుకున్న లింగసముద్రం మండలం విఆర్ కోటకు చెందిన జానపద కళాకారుడు కిన్నెర బ్రహ్మయ్యను ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి బుధవారం సత్కరించారు.

విశ్రాంత ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం మృతి

ప్రజాశక్తి -కందుకూరు

కందుకూరుకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు ప్రధానోపాధ్యాయుడు పుప్పాల బాల సుబ్రమణ్యం బుధవారం మృతి చెందారు. ఆయన భౌతికఖాయాన్ని కనుముల్ల వారి వీధిలో వారి గహంలో సందర్శనార్థం ఉంచారు.ఎందోరో విద్యార్థులకు విద్యా బుద్దులు బాల సుబ్ర మణ్యం నెర్పించారు. ఈ నెల 6న గురువారం అంతిమ సంస్కారాలు జరుగు తాయని తెలిపారు.



బాలసుబ్రమణ్యం (ఫైల్)

పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని తోటపల్లి పంచాయతీ కామాక్షి నగర్‌లోని విమోచన క్రైస్తవ ఆరాధన మందిరంలో బుధవారం క్రైస్తవ గీతాల పుస్తక ఆవిష్కరణ జరిగింది. చిట్టమూరు మండలం కొక్కుపాలెంలోని చర్చి పాస్టర్ ఇంగిలేలా ప్రభాకర్ ప్రచురించిన ఈ పుస్తకాన్ని ఫెల్లోషిప్ చర్చ్ ఆఫ్ గాడ్ సంస్థ చైర్మన్, పాస్టర్ కుందవరం బాబి ఇమ్మానుయేల్ ఆవిష్కరించారు.

మహిళపై దాడి అమానుషం : ఐద్వా

నిందితులను శిక్షించాలని డిమాండ్ -బాధితురాలికి పరామర్శ

ప్రజాశక్తి-నెల్లూరు

కుటుంబ అవసరాల నిమిత్తం అప్పుగా తీసుకున్న నగదు తిరిగి చెల్లించలేందంటూ మహిళపై దాడికి పాల్పడటంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురై పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి యత్నించిన ఘటనకు కారకులను అరెస్టు చేసి బాధితరాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. పొదలకూరు మండలంలోని చాటకోట్ల గ్రామంలో ఈ నెల1వ తేదీన తీసుకున్న అప్పు చెల్లించలేదని మహిళపై దాడికి పాల్పడటం, ఆదాడితో తీవ్రంగా మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి ప్రాణాపాయ స్థితికి చేరుకొన్న బాధితురాలు జిజిహెచ్‌లో చికిత్స పొందుతోంది. బుధవారం ఐద్వా నేతలు ఆ బాధితురాలని పరామర్శించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ చాటగుట్లకు చెందిన భవన నిర్మాణ కార్మికుడైన శ్రీను కుటుంబ అవసరాలమేరకు తాను పనిచేస్తున్న ప్రభాకర్ అనే వ్యక్తి వద్ద రూ.10 వేలు రుణంగా తీసుకున్నారన్నారు. అయితే తీసుకున్న అప్పు చెల్లించాలని, ఈ వ్యవహారంపై మాట్లాడాలంటూ ఆ గ్రామంలోని శివారు ప్రాంతంలోని వాటర్ ప్లాంట్ వద్దకు రావాలని శ్రీనివాసులు భార్య అయిన లక్ష్మీని ప్రభాకర్ పిలిపించారన్నారు. ఈ క్రమంలో లక్ష్మి తమ అక్కను, తల్లిని తోడుగా తీసుకొని వెళ్ళిందన్నారు. అప్పుగా తీసుకున్న నగదు చెల్లించాలంటూ దూషించారు. ఈ క్రమంలో లక్ష్మి అక్క జోక్యం చేసుకొని బూతులు తిట్టడం సరికాదని, అప్పు చెల్లిస్తామని సమాధానం ఇచ్చిందన్నారు. ఈ క్రమంలో ప్రభాకర్ భార్య ప్రమీలమ్మ చెప్పు తీసుకొని లక్ష్మీ అక్క మీద దాడికి పాల్పడిందన్నారు. దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధిత కుటుంబం స్టేషన్‌కు వచ్చినా పోలీసులు స్పందించలేదన్నారు. తమకు జరిగిన అన్యాయాన్ని ఆ గ్రామ సర్పంచ్, వైసిపి నేత పెంచలయ్యను కలిసి తమకు న్యాయం చేయాలని కోరినా స్పందించలేదన్నారు.బాధితురాలిని కుటుంబ సభ్యులు హుటాహుటిన పొదలకూరులోని ప్రాథమిక వైద్య కేంద్రానికి తీసుకెళ్ళి ప్రాథమిక చికిత్సలు నిర్వహించారన్నారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని కేసు నమోదు చేశారే తప్ప నిందితులను అదుపులోకి తీసుకోలేదన్నారు.తక్షణమే ఈ కేసులో నిందితులను శిక్షించాలన్నారు. లేదంటే ఎస్‌పిని, కలెక్టర్‌ను కలిసి బాధితురాలికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామన్నారు. ఐద్వా నాయకులు కె. పద్మ , షేక్ శంషాద్ పాల్గొన్నారు



పరామర్శిస్తున్న ఐద్వా నాయకులు



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

పేదరికం నిర్మూలనే లక్ష్యం : కాకాణి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

"నవ రత్నాలు" అమలులో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికాన్ని నిర్మూలించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణంలో మంత్రి ఆసరా పథకం కింద నిధులు విడుదల చేశారు. అయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పథకం ద్వారా మహిళల ఖాతాల్లో నిధులు జమ చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, ఎంపీపీ స్వర్ణలత, జెడ్పిటిసి శేషమ్మ, ఇసనాక రమేష్ రెడ్డి, గూడూరు విష్ణుమోహన్ రెడ్డి, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, ఎంపీడీఓ హేమలత, తాసిల్దార్ శివయ్య, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఎపిఎం శైలజ ఉన్నారు.

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం

వెబ్‌సైట్ ప్రారంభించలేరా.. టిడిపి నేత 'సోమిరెడ్డి '

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో ఉందని, సొంత జిల్లాలో ధాన్యం కొనుగోలు వెబ్ సైట్ ఓపెన్ చేయించలేని పరిస్థితిలో జిల్లా మంత్రి ఉన్నారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కులేక రైతులు అల్లాడుతుంటే ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. అవినీతి బండారం బయటపడుతుందనే ఇరిగేషన్ శాఖలో మేం కోరిన సమాచారాన్ని ఇవ్వకుండా కాకాణి అడ్డుకుంటున్నారని విమర్శించారు. జిల్లాలో మొదటి పంటగా సాగుచేసిన ఆర్ఎన్ఆర్, బీపీటీ రకాల ధాన్యానికి మంచి ధర లభించిందన్నారు. కర్ణాటక, తమిళనాడు నుంచి వ్యాపారులు వచ్చి ప్రభుత్వ మద్దతు ధర కన్నా ఎక్కువగా పుట్టి రూ.20 వేలు వరకు కొనుగోలు చేయడం సంతోషంగా ఉందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పంటలు ఎక్కువగా పండించే పలు దేశాల్లో సంభవించిన వరదలు, కరువులు ఉక్రెయిన్ యుద్ధ ప్రభావంతో ధరలు పెరిగాయని ఈ ప్రభుత్వ విధానాలు కాదన్నారు. కాకాణి మంత్రి అయ్యాక ..ధరలు పెరిగిపోయాయని చెబుతున్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని పుట్టి రూ.13 వేలు, రూ.14 వేలకే అడుగుతున్నారు. వ్యవసాయ శాఖ మంత్రికి ధరలు పెంచేంత శక్తి ఉంటే నెల్లూరు జిలకర, 1010 రకాల ధాన్యాన్ని ఎందుకు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయిం చలేకపోతున్నారన్నారు. మొదటి పంటలో జిల్లా వ్యాప్తంగా 18 లక్షల టన్నుల దిగుబడి వస్తుంటే 1.42 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామన్నారని, ..224 కొనుగోలు కేంద్రాలు తెరుస్తామని అధికారులు ఆర్భాటం చేశారు తప్ప ఏం జరగలేదన్నారు. ఈ రోజుకీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవలేదని, ...గింజ కొనుగోలు చేయలేదని .కొనుగోళ్లకు సంబంధించి వెబ్ సైట్ ను ఇప్పటికి ఓపెన్ చేయలేదన్నారు. రైతు భరోసా కేంద్రానికి రైతులు వెళ్లి తమ వద్ద ధాన్యం ఉన్నాయని చెబితే చాలంట..వాళ్లే గోతాలు తెచ్చుకుని, హమాలీలను వాళ్లే తీసుకొచ్చి, ట్రాన్స్ పోర్టు ఖర్చులు వాళ్లే భరించి ధాన్యం తీసుకెళ్లి వారంలో ఖాతాలో డబ్బులు వేస్తారని ఇవి సాక్షాత్తు సిఎం జగన్మోహన్ రెడ్డి చెప్పారన్నారు. ఇవన్నీ జరగడానికి అసలు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఎక్కడుందన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి సోమిరెడ్డి



ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే ప్రజలకు మంచి రోజులు వస్తా యని పట్టణ టిడిపి అధ్యక్షుడు బొద్దులూరి. మల్లికార్జున్ నాయుడు, మండల మహిళా అధ్యక్షురాలు ఆదాల సుగుణమ్మ , పార్లమెంటు ముస్లిం, మైనార్టీ ఉపాధ్యక్షులు జమీన్ బాషా పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాసపురం వీధిలో పార్టీ తరపున ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి హయాంలో నిత్యావసర ధరలు నింగినంటుతున్నాయన్నారు. లోకేశ్ యువగళం పాద యాత్రతో వైసిపిలో గుబులు పుట్టిందన్నారు. టిడిపి నాయకులు కోవూరు బక్కయ్య నాయుడు, అరుణమ్మ, పద్మమ్మ ఆదాల మురళి రెడ్డి, దార్ల ఆశీర్వాదం ఉన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



నెల్లూరులో..

నెల్లూరు : సమాజంలో అసమానతలు రూపుమాపి, ప్రతి ఒక్కరూ సమైక్యంగా జీవించాలనే లక్ష్యంతో సమాజాభివద్ధికి అహర్నిశలు కషి చేసిన గొప్ప దార్శనికుడు, మానవతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వేదాయపాలెం కూడలిలోని ఆయన విగ్రహానికి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ తో కలిసి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి , జెడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి యిమ్మానురి వెంకటయ్య, ఆర్డిఓ మలోల, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు కేసి పెంచలయ్య, కుడుముల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.
నగరంలోని డా.బాబూ జగజ్జీవన్ విగ్రహానికి ఎపి యన్ జీ ఓస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మన్నేపల్లి. పెంచలరావు, నాయుడు వెంకటస్వామి పూలమల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబు జగ్జీవన్ రామ్‌ను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు సమ సమాజ స్థాపనలో భాగస్వా ములు కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు.

నెల్లూరు ఆర్‌ఐఒ కార్యాలయంలో

నెల్లూరు ఆర్‌ఐఒ కార్యాలయంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ 116 జయంతి వేడుకలు బుధవారం నిర్వహించారు. ఆర్‌ఐఒ కార్యాల యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆర్‌ఐఒ వరప్రసాదరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. డి విఇఒ మధుబాబు, కెవిసి జూనియర్ కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కల్లూరు గురవయ్య, జి జే ఎల్‌ఎ రాష్ట్ర కోశాధికారి ఎస్.కె గౌస్ బాషా, టి పి గూడూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి.ధనుంజయ్ కుమార్, కెవిసి జూనియర్ కళాశాల తెలుగు అధ్యాపకులు పులి చెంచయ్య ఉన్నారు.

ఎస్‌పి కార్యాలయంలో..

ప్రజల ఆశా జ్యోతి, రాజనీతిజ్ఞుడు, పరిపాలనాదక్షుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ అని ఎస్‌పి సిహెచ్ విజయరావు పేర్కొన్నారు. బుధవారం బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించారు.

కందుకూరు : బాబు జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం కందుకూరు విగ్రహం చర్చి సెంటర్లో బుధవారం జరిగింది. దళిత బహుజన నాయకులు, అంబేద్కర్ సాగించిన సామాజిక న్యాయం, సమానత్వాన్ని సామాన్యులకు అందించిన యోధుడు జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. ముందుగా జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెసిఎస్ కో-ఆర్డినేటర్ న్యాయవాది ముప్పవరపు కిషోర్, వ్యవస్థాపక అధ్యక్షుడు గౌడపేరు యేసు, ఎఐడి మాజీ అద్యక్షుడు గేరాచిరంజీవి, ధమ్మచక్ర పౌండేషన్ అద్యక్షుడు గాండ్లహరిప్రసాద్, కళ్యాణి, భారతి, అద్యక్షుడు ఉమ్మడి శెట్టి శేషయ్య, న్యాయవాదులు గౌడపేరి కోటేశ్వరరావు, యస్ పవన్ కుమార్, యుటిఎఫ్ నాయకులు పి మురళీకష్ణ, కష్ణా రెడ్డి, బిటిఎ నాయకులు మోహన్ రావు బండిగోవింద్, ఎంఇఎఫ్ నాయకులు బిక్షాలు, కత్తి ఐజక్ ఎంఆర్‌పిఎస్ ,బిఎస్‌పి నాయకులు ఉన్నారు.

టిడిపి ఆధ్వర్యంలో...

భారత తొలి ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు కందుకూరు నియోజకవర్గం టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. తొలుత జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.టౌన్ చర్చి దగ్గర ఉన్న జగ్జీవన్‌రామ్ విగ్రహానికి తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీకాంత్ మాట్లాడారు.ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, ఎస్సీ సెల్ కందుకూరు నియోజకవర్గం అధ్యక్షులు రాయపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి కార్యాలయంలో...

కందుకూరు పట్టణ వైసిపి కార్యాలయంలో బుధవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు జరిగాయి. ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

గుడ్లూరు : బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మం డలంలోని హై స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. మహాజన సోషలిస్ట్ పార్టీ మండల నాయ కులు గౌడ పేరు కష్ణ మాట్లాడారు. గ్రామ కమిటీ నాయకులు అక్కిలగుంట ప్రభాకర్, కొల్లకటి సురేష్, టి దీనయ్య, జి కష్ణ, జి దానియల్, జి రమేష్, జి సన్నీ పాల్గొన్నారు.

పొదలకూరు : అణగారిన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్‌రామ్ అని పొదలకూరు మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక సామాజిక భవనంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఎంఈఎఫ్ సర్వేపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కలవాయి శీనయ్య, ఎమ్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేలటూరి బుజ్జి మాదిగ, డేగపూడి మాజీ ఎంపీటీసీ గార్ల పెంచలయ్య ఉన్నారు. పొదలకూరు విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాళ వేసి నివాళులు అర్పించారు. ఆ శాఖ కార్యదర్శి కె కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్ సాహెబ్, కార్యదర్శి కదిరి లక్ష్మి నారాయణ, కోశాధికారి యు మస్తానయ్య, రమణయ్య ఉన్నారు.

వలేటివారిపాలెం : భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 115 వ జయంతిని మండల కేంద్రమైన వలేటివారిపాలెం లోని టిడిపి కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం, ప్రధాన కార్యదర్శి గురజాల బెంజిమెన్, తెలుగు యువత అధ్యక్షులు బద్దిపూడి శిఖామణి, వలేటివారిపాలెం సర్పంచి సాదు శ్రీలత, గ్రామ పార్టీ అధ్యక్షులు కాకుమాని ఆంజనేయులు, అడ్వకేట్ ప్రగడ శ్రీనివాసరావు, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి లింగాబత్తిన మాలాద్రి, నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కామినేని అశోక్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు జడ రవీంద్ర, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి దువ్వూరి రమేష్, కూడలి భాస్కర్, మండల తెలుగు యువత కార్యదర్శి లింగా బత్తిన బాబురావు ఉన్నారు.



కందుకూరులో..



వలేటివారిపాలెంలో..



ఆర్ఐఒ కార్యాలయంలో..

ప్రజలతో మమేకం కావాలి : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రానున్న ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టేందుకు ప్రజలతో మమేకం కావాలని జగనన్న సచి వాలయాల ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్రబాబు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని 16 సచివాలయాలను అయన సందర్శిం చారు. సురేంద్ర బాబు కన్వీ నర్లు, వాలంటీర్లు, గహసా రథులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సమావే శాలకు వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్, గూడూరు వి ష్ణుమోహన్ రెడ్డి, ఆకుల మధు లు హాజరయ్యారు. సురేంద్ర బాబు మాట్లా డుతూ రాష్ట్ర ప్రజలు బాగుం డాలన్న ఉద్ధేశ్యంతో ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి రాజకీ యాలకు అతీతంగా సూపరిపా లన అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వాలంటీర్లకు, గహ సారథులకు "మా నమ్మకం నువ్వే జగనన్న" అనే కిట్లు అందజేశారు.



వాటర్ కూలర్లు పంపిణీ

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రతి నిత్యం ఎండా వానా తేడా లేకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణలో ఎంతో బాధ్యతా యుతంగా విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసు అధికారులకు, సిబ్బందికి వాటర్ కూలర్స్, హ్యాట్స్, సన్‌గ్లాసెస్‌లను ఎస్‌పి సిహెచ్ విజయరావు అందజేశారు. బుధవారం విధి నిర్వహణలో ఎండ తీవ్రత నుంచి రక్షణ పొందేందుకు ట్రాఫిక్ పోలీసులకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్ద 150 వాటర్ కూలర్స్ , 150 హ్యాట్స్ 150 సన్ గ్లాసెస్ పంపిణీ చేశారు.

మర్రిపాడులో పులి సంచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని వెంకటాపురం, చాబోలు, పిఎస్‌పల్లి అటవీ ప్రాంతాలలో పులి సంచరిస్తున్నట్లు కృష్ణాపురం సెక్షన్ డిఆర్ఓ రాజశేఖర్ గౌడ్ తెలిపారు. కృష్ణాపురం అటవీ ప్రాంతంలో పెద్దపులి రెండు మూడు చోట్ల సంచరించినట్టు పాదముద్రికలు గుర్తించామని బేస్ క్యాంపు సిబ్బంది చెప్పారన్నారు. నెల ముందు రెండు ఆవులను చంపినట్లు ఆనవాళ్లు ఉన్నాయని వారు తెలియజేశారు. దీంతో అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్న గ్రామాలలోని ప్రజలను అలర్ట్ చేసినట్లు పేర్కొన్నారు. పశువులు మేకల కాపరులు అటవీ ప్రాంతంలోకి వెళ్లరాదని ఐదేవిల ఫారెస్ట్ అధికారులు గ్రామ సభలలో వివరించారన్నారు. సీతారామపురం, చాబోలు, వెంకటాపురం, పడమటి నాయుడు పల్లి అటవీ ప్రాంతంలో సంచరిస్తూ, ఒకటి రెండు చోట్ల వాహనదారుల కంటపడిందన్నారు. పెద్దపులి ఎటునుండివచ్చి వెళ తుందో బేస్ క్యాంప్ సిబ్బంది గమనిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.



చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి పోలీస్ స్టేషన్ వద్ద మన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని బుధవారం మాజీ ఎంపిపి చైర్మన్, మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ చంద్ర మధుసూదన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ మెట్ట ప్రాంతమన్నారు. ఈ ప్రాంతంలో వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపారు. ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలలో ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గంలో పలు సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా మన ఫౌండేషన్ ముందుకు సాగుతుందన్నారు. త్వరలోనే పలు ఇఫ్తార్ కార్యక్రమాలను చేపట్టబోతున్నామన్నారు.

రూ.11వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి-వరికుంటపాడు



గత ఆరునెలల క్రితం ప్రమాదశాత్తు జరిగిన ఘటనలో తన కాలు విరగడంతో హాస్పిటల్లో చికిత్స పొంది, అనంతరం ఇంటికి తిరిగి వచ్చిన మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన చింతె బాలాజీకి పలువురు రూ.11వేల ఆర్థికసహాయం అందజేశారు. ఈ ఆర్థిక సాయాన్ని పెద్దిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ చక్కా రాజేంద్ర, మాజీ సర్పంచ్ అడుసుమల్లి రాజేంద్ర, అడుసుమల్లి క్రిష్ణయ్య, జంపాల వెంకటనారాయణ అందజేశారు.

వైభవంగా గంధమహోత్సవం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎఎస్‌పేటలో వెలిసిన హజరత్ మీర్జా మహమ్మద్ హస్సేన్ బేగ్ ఉరఫ్ ఉస్మాన్‌బాబా స్వాముల వారి గంధ మహోత్సవం మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంధమును సుగంధ ద్రవ్యాలు అత్తరు పన్నీరుతో కలిపి గంధ కలశాలను సజ్జాద నషీన్ అబ్బాస్, మేనేజింగ్ మహమ్మద్ రహమత్ అలీ, ఉస్మాన్ బాబా మూడవ కుమారుడు రహమతుల్లా బేగ్ లు ఫాత్మా ఒంచుకొని మేళ తాళాలతో, ఫకీరుల జరబులతో, భక్తి కీర్తనలతో, బాణాసంచా కాలుస్తూ అంగరంగ వైభవంగా ఊరేగించారు. ముందుగా స్థానిక పెద్ద దర్గా ఖాజా నాయబ్ రసూల్ స్వాములవారి దర్గాకు చేర్చి గంధ లేపనం చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడినుండి ఫక్రుద్దీన్ బాబా దర్గాకు వెళ్లి అక్కడ స్వామి వారి సమాధికి గంధ లేపనం చేసి ప్రార్థన నిర్వహించారు. అనంతరం ఉస్మాన్ బాబా దర్గాకు చేరుకొని స్వామివారి సమాధులకు గంధ లేపనం చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సలాముల పాడి, దువా చేసి, నియాజ్, చదివారు భక్తులకు గంధ ప్రసాదాలు పంచిపెట్టారు. గంధ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు భారీగా హాజరయ్యారు. గంధ మహోత్సవం సందర్భంగా ప్రత్యేక అన్నదానం నిర్వహించి ఖవాలి పాటకచేరీ ఏర్పాటు చేశారు. గంధ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు సిటీ డిప్యూటీ మేయర్ షేక్ ఖలీల్, జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ మీరా, మైనారిటీ నాయకులు హంజ హుస్సేని, జిల్లా వైసిపి మైనారిటీ ప్రెసిడెంట్ సిద్దిఖ్, వక్ఫ్‌బోర్డ్ జిల్లా వైస్ చైర్మన్ ఫహీం షౌకత్ అలీ, జిల్లా వక్ఫ్‌బోర్డ్ సభ్యులు సయ్యద్ షాహజాన్ ఖాద్రి ఫుల్ షఫ్టి, స్థానిక మత పెద్దలు పఠాన్ చాంద్ ఖాన్ అన్వర్ ఖాన్, మాజీ డిఎండబ్ల్యు హెడ్ మాస్టర్ మహమ్మద్ అబ్దుల్ హమీద్ పాల్గొన్నారు. సంగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిఐ ఎం.రవినాయక్, ఎఎస్‌ఐ నరేష్ ఉస్మాన్ బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

నెల్లూరులో 'రాయల్ ఓక్' ప్రారంభం

ప్రజాశక్తి-నెల్లూరు



భారతదేశపు ఫర్నీచర్ బ్రాండ్ రాయల్‌ఓక్ తమ నూతన ప్రతిష్ఠాత్మకమైన స్టోర్‌ను నెల్లూరులో అయ్యప్పగుడి ప్రాంతంలో ప్రారంభించింది. బుధవారం రాయల్‌ఓక్ చైర్మన్ విజయ్ సుబ్రమణియం పాల్గొని ప్రారంభించారు. ఈ స్టోర్ ప్రారంభం సందర్భంగా నిర్వహించిన జ్యోతి ప్రకాశన కార్యక్రమంలో విజయ్‌తో పాటుగా రాయల్‌ఓక్ ఎండీ మథన్ సుబ్రమణియం బీ ప్రాంచైజ్ ఓనర్ కె పురుషోత్తం రెడ్డి బీ రాయల్ ఓక్ ప్రాంచైజ్ హెడ్ కిరణ్ చాబ్రియా బీ ఏబీఏస్ రాయల్‌ఓక్ హెడ్ ఫణి కుమార్ దాట్ల పాల్గొన్నారు. తమ శ్రేణి సోఫాలు, రిక్లైనర్, డైనింగ్, మ్యాట్రెస్, బెడ్స్, డెకర్, సమగ్ర శ్రేణి ఆఫీస్, ఔట్ డోర్ ఫర్నీచర్‌కు సుప్రసిద్ధమైనది రాయల్‌ఓక్. ఈ శ్రేణిలో ఏడు దేశాల కలెక్షన్ భాగంగా ఉంటుందన్నారు. రాయల్‌ఓక్ ఇంక్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ విజయ్ సుబ్రమణియం, దీనిలో అమెరికా, ఇటలీ, వియత్నాం, టర్కీ, జర్మనీ, మలేషియా, ఇండియా నుంచి పూర్తి వినూత్నమైన ఫర్నిచర్ సైతం ఉండనుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అత్యాధుక స్టోర్ ద్వారా పలు దేశాల నుంచి దిగుమతి చేసుకున్న అన్ని రకాల విలాసవంతమైన ఫర్నీచర్‌ను అందించవచ్చన్నామన్నారు. లివింగ్, డైనింగ్, హోమ్‌డెకార్, బెడ్స్, ఆఫీస్, ఔట్‌డోర్ ఫర్నిచర్‌లో అద్భుతమైన కలెక్షన్ ఇక్కడ లభ్యమవుతుందన్నారు. నెల్లూరులో తమ మొట్టమొదటి స్టోర్ ప్రారంభించడం పట్ల పూర్తి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

నియామక పత్రాలు అందజేత



ప్రజాశక్తి-కావలి

వైకుంఠపురంలో మదీనా మసీద్ నూతన కమిటీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి బుధవారం నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ బాదుల్‌షా, వైస్ ప్రెసిడెంట్ ముజాయద్దీన్, సెక్రటరీ సలీం భాయ్, జాయింట్ సెక్రెటరీ అయ్యూబ్ భాయ్, మాజీ కౌన్సిలర్ చిన్న పుల్లయ్య, షాహుల్, 29వ వార్డ్ పెంచలయ్య అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణోత్సవం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని విరువూరు గ్రామంలో గ్రామపెద్దలు వేద పండితులు ఆధ్వర్యంలో బుధవారం సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. శ్రీరాముల వారి దేవస్థానం నిర్మించి తృతీయ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా ఈ కళ్యాణోత్సవం నిర్వహించామన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని కోలగట్ల గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్లను పలుమాల పుష్పాలతో అలంకరించి మండపంపై కొలువుదీర్చి అత్యంత వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణానికి పుచ్చలపల్లి రవీంద్రరెడ్డి, రాధిక దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. నరసింహారెడ్డి, వెంకటరమణారెడ్డి, జయరామిరెడ్డి ఆలయ కార్యనిర్వాహకులుగా వ్యవహరించారు.

పలుచోట్ల బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



నినాదాలు చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త, వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన రాజకీయవేత్త, దేశంలో సామాజిక న్యాయ సాధనకు కృషి చేసిన డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా బుధవారం కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వేదాయపాలెం సెంటర్లోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నేలపాటి రఘురామయ్య ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి కేబినెట్, కార్మిక శాఖ మంత్రి, రాజ్యాంగ పరిషత్ సభ్యులు, అంటరాని వారికి సమానత్వం కోసం, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని తెలియజేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు కిన్నెర కుమార్, నందిపాటి మాలకొండయ్య, దేవతాటి సంపత్, కొండా ప్రసాద్, పలిగిల రమణయ్య, కాలేషా,



బత్తల కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అల్లూరు : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఎంపిపి దర్శగుంట శశిరేఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి స్మృతులను నెమరు వేసుకున్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి పెంచల వీరేంద్ర, ఎఒ మస్తాన్ ఖాన్, వైసిపి నాయకులు దర్శిగుంట వెంకయ్య తదితరులు ఉన్నారు. అలాగే కోనేరు సెంటర్ వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే యూత్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

టిడిపి ఆధ్వర్యంలో : స్వాతంత్ర్య సమరయోధుడు, గొప్ప దార్శనికుడు, సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్‌రామ్ అంటూ టిడిపి సీనియర్ నాయకులు మాజీ జెడ్‌పిటిసి బీద గిరిధర్ పేర్కొన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో చంతాటి రాజశేఖర్ బాబు, అరగల రమణయ్య, కావలి శీనయ్య, నీలపురెడ్డి హరీష్ రెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ నజీర్ భాషా తదితరులున్నారు.



ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బా నాయుడు ఆదేశాను సారం బుధవారం డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి కార్యక్రమం కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి "అమర్ రహే బాబు జగజ్జీవన్ రామ్ "అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు దావులూరి దేవకుమార్, అక్కిలిగుంట సూర్యప్రకాష్, ఏగూరి చంద్రశేఖర్, ఆత్మకూరి నాగరాజు, మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, గుత్తికొండ కిషోర్ బాబు, జ్యోతి బాబురావు, మండువ వెంకటరావు, దార్ల శివకుమార్, దాసు, గొట్టిపాటి మనోరమ, అశ్విని, శ్రీదేవి, పోతుగంటి శ్రీకాంత్, నేలపాటి మాల్యాద్రి, శాంతి కుమార్, ప్రొఫెసర్ వెంకటేశ్వర్లు నాయుడు, ఆదిశేషయ్య, కొండ వెంకట్రావు, షేక్ రఫీ, బూసి రవి యాదవ్, వర్ధినేని వెంకటేశ్వర్లు నాయుడు, అంబటి కిషోర్, హరీష్, అజయ్, పులివర్తి రవీంద్ర, గోసు రవి, నన్ను సాహెబ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి పీడిత దళిత దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణ యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా కావలిలోని ఆయన విగ్రహానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఆరుమూరు సుబ్రమణ్యంలు ఘన నివాళులర్పించారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలని సామాజిక సమానత్వం స్వేచ్ఛ అంటరానితనం కలనిర్మూలన నిర్మించాలని జీవితాంతం కృషిని బాబూ జగ్జీవన్‌రామ్ చేశారన్నారు.

ప్రజాశక్తి-కావలి : మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహం వద్ద ఎం.ఆర్.పి.ఎస్ పట్టణ అధ్యక్షులు చేవూరు కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎంఎస్‌పి, ఎంఇఎఫ్ నాయకుల పర్యవేక్షణలో బుధవారం ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మంద వెంకటేశ్వర్లు మాదిగ, వాక జానకి, గోచిపాతల వెంకటేశ్వర్లు, అక్కిలిగుంట ఏసు, కత్తి శివయ్య, జయరాజు, పరుసు రమేష్ మాదిగ, జయంత్ మాదిగ, రాఘవులు, పల్లవోలు సుకుమార్, వేముల సీతారామయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షితతో అఖండ



భారతవనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని కలిగిరిలోని స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లాలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలిగిరి మండలంలోని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి, ఎంఇఎఫ్, ఎంఎస్‌ఎఫ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామం ఆదర్శ సేవాసంస్థ ప్రాంగణంలో మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు సంస్థ అధ్యక్షులు బక్క ఆదేయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.





ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త బారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు అన్నారు. బుధవారం జగ్జీవన్‌రామ్ 116వ జయంతి సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను స్మరిస్తూ టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ గూటూరు మురళీ కన్నబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలోని ఎస్‌సిహాస్టల్ ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి పల్లవోలు జయకర్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ బాషా, వడ్డెర సాధికార సమితి ఆత్మకూరు నియోజకవర్గ కన్వీనర్ చల్లా మాల్యాద్రి, రంపతోటి పుల్లయ్య, నందా మోహన్, చింతల నరేష్, ధన్యాసి ప్రతాప్‌కుమార్, కాంతారావు, బట్టు తేజ, ఎంఆర్‌పిఎస్ నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ పర్యవేక్షణలో బుధవారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి.కుమార్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ డాక్టర్ జగ్జీవన్ రామ్ సాంఘిక దురాచారాలను రూపుమాపడంలో ఎంతో కషి చేశారన్నారు. ఇఇఇ విభాగధిపతి డాక్టర్ బి అనిల్ కుమార్, సిడిఇ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి సుబ్రహ్మణ్యం, ఎస్ నర్మద, డి.రమణ, గల్లా కష్ణ, వీరితో పాటు ఇతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొని జయప్రదం చేశారు.



ప్రజాశక్తి-ఉదయగిరి : ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు కళాశాలలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో డీన్ డాక్టర్ కరుణా సాగర్, ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్, కొత్తపల్లి ఎంపిపి మూలే పద్మజ రెడ్డి అతిథి భవనంలో మూలే పద్మజ వినయ్ రెడ్డి డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి పుష్ప నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి గొల్లపల్లి తిరుపతయ్య, మాజీ కో ఆప్షన్ షంషేర్ జబ్బర్, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శులు ఎంజిఎసి సిబ్బంది డాక్టర్ టి.గోపికృష్ణ, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ రమణమూర్తి, డాక్టర్ ఎస్.రాధాకృష్ణ, సహ బోధకురాలు డాక్టర్ టి.శోభారాణి పాల్గొన్నారు.

కానరాని బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని గ్రామ సచివాలయాల్లో ఎక్కడా స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించ కనిపించలేదని పలువురు మండల వాసులు పేర్కొంటున్నారు. మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం తప్ప మిగతా ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించలేదని తెలియజేస్తున్నారు.

ఈ మేరకు బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు నిర్వహించని కార్యాలయాల అధికారులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.



రక్తదానం ప్రాణదానంతో సమానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రక్తదానం అనేది దరిదాపుగా ప్రాణదానం లాంటిదని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషరత్నం పేర్కొన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక రక్తదాన శిబిరం నిర్వహించారు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణులకు కాన్పుల సమయంలో కొన్ని అత్యవసర సందర్భాలలో రక్తం అవసరం ఉండడం వల్ల రక్త సేకరణ కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ శేషారత్నం, ఆత్మకూరు ఎస్ఐలు శివ శంకర్ రావు, సాయి ప్రసాద్, హాస్పిటల్ వైద్యులు ఇతరులు ఈ రక్తదాన శిబిరంలో రక్తాన్ని అందించారు. ఈ సందర్భంగా సూపరిండెంట్ ఎస్ఐలు రక్తదాన శిబిరం గురించి మాట్లాడారు. 30మంది రక్తదానం చేశారు. వేసవి సమయంలో రక్త నిల్వల కొరత ఏర్పడుతుందని ఆ ఉద్దేశంతోనే రక్తాన్ని సేకరించేందుకు ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గర్భిణుల కోసంఉ కొన్ని అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే విధంగా ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించినట్లు ప్రతి 6 నెలలకు ఒకసారి రక్తదానం చేయడం మంచిదని తిరిగి మూడు రోజులలో ఆ రక్తం చేరుకుంటుందని రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలియజేశారు. ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన దాతలకు సూపరింటెండెంట్ శేషరత్నం, వైద్య సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వైద్యశాలలోని డాక్టర్లు మునికృష్ణ, బాలాజీ సురేష్ బాబు, రెడ్‌క్రాస్‌కు చెందిన సాదిక్ హుస్సేన్ గూడూరు రక్త సేకరణ విభాగం సిబ్బంది, తదితరులు హాజరయ్యారు. ఈ శిబిరంలో మొత్తం 35 మంది రక్తదానం చేశారు.

మీడియాను ఇబ్బందులు పెట్టొద్దు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మీడియా గొంతు నొక్కడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈనాడు సంస్థ, నమ్మకం, విలువలకు, విశ్వసనీయతకి మారుపేరన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో సిఐడీ పోలీసులు చేస్తున్న వేట దారుణమన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలు లేకుండా రామోజీరావుపై ఇంత దారుణంగా వ్యవహరించారన్నారు. మార్గదర్శి చిట్ ఫండ్స్‌లో తమకు అన్యాయం జరిగిందని ఏ ఒక్కరూ ఫిర్యాదు చేయలేదన్నారు. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే కోర్టుకి ఆధారాలు, సాక్షాలు ఇచ్చి ప్రజాస్వామ్య పద్ధతిలో ముందుకెళ్లాలని, ఇలా ఇబ్బందులుకు గురిచేయకూడదన్నారు. ఇకనైనా న్యాయంగా వెళ్లమని సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ఏపీ సీఐడీ అధికారులు వ్యవహరిండం రాజ్యంగ స్ఫూర్తికి విరుద్ధమన్నారు. అతిపెద్ద పారిశ్రామిక వేత్త అదానిపై చిన్నవార్త వస్తే షేర్లు పడిపోయాయని, లక్షల కోట్లు నష్టం జరిగిందన్నారు. మార్గదర్శిపై ఇంతటి వేధింపులు చేస్తుంటే ఒక్క డిపాజిట్ దారుడు కూడా తమ డబ్బు తిరిగి ఇవ్వాలని మార్గదర్శి వైపు వెళ్లలేదంటే ఆ సంస్థ విశ్వసనీయత అర్థమవుతుందన్నారు. వేధింపుల ద్వారా మీడియా స్వేచ్ఛని హరించాలని చూడడం హాస్యాస్పదమన్నారు. పద్మ విభూషణ్ అందుకున్న రామోజీరావుపై వేధింపులపై ప్రధాని నరేంద్ర మోడీ జోక్యం చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



యాసిడ్ దాడికి గురైన బాధితుడు

దంపతులపై యాసిడ్ దాడి

ప్రజాశక్తి-కలిగిరి

కలిగిరి బస్టాండ్‌కు కూతవేటు దూరంలో దంపతులపై గుర్తుతెలియని వ్యక్తులు యాసిడ్ దాడి చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. ఈ ఘటనలో దంపతులు నాగార్జున రమాదేవికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారు ఇరువురిని నెల్లూరులోని ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా కావలి డిఎస్‌పి వెంకటరమణ, సిఐ సాంబశివరావు, ఎస్ఐ సూర్య ప్రకాష్ రెడ్డిలతో కలసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. వివరాలు ఇంకా పూర్తిగా తెలియ రాలేదని పూర్తి వివరాలు తెలిసిన వెంటనే మీడియాకి వివరించారు.

పెంచలయ్యకు మేకపాటి పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి

పంచాయతీరాజ్ డిఇఇ అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందిన కన్నెమరకల పెంచలయ్య కుటుంబాన్ని ఎంఎల్‌ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. స్థానిక ఇందిరానగర్ కాలనీకి చెందిన కన్నె మరకల పెంచలయ్య (61) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. అకస్మాత్తుగా కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబాని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మూడో విడత 'ఆసరా' చెక్కులు పంపిణీ




ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు మండలం ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం మూడో విడత వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా 3వ విడత కార్యక్రమంలో పాల్గొని, 750 పొదుపు సంఘాలలోని 7,875మంది పొదుపు సంఘాల సభ్యులకు రూ.5,5600,000 పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు డైరెక్ట్‌గా వారి ఖాతాల్లో జమచేశారని తెలిపారు. 2019 వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నుంచి అనేక సంక్షేమ పథకాల ద్వారా అక్క చెల్లెమ్మలకు డైరెక్టుగా వారు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం కూడా గవర్నమెంట్ స్కూళ్ల రూపురేఖలు మార్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అని తెలిపారు. రైతులు రెండో పంట కూడా మండలంలో వేసుకోవచ్చని దానికి కావాల్సిన నీటిని అందజేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ శీనా నాయక్, ఎంపిపి మేకల సుజాత, జెడ్‌పిటిసి కీర్తన, సర్పంచ్‌లు అనిత, రాయి వినోద్‌యాదవ్, సురేష్‌గౌడ్, గందూరి శ్రీను రామారావు, ఎంపిటిసిలు సుందర్ రాజు, మేకల శ్రీను, మాచర్ల, కంటేపల్లి కృష్ణయ్య, నాయబ్ రసూల్, పాపయ్య, తోటపల్లి సాగర్, తోటపల్లి మురళీ, కౌసల్య, అభిమానులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో వైఎస్ఆర్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎంపిపి గంగవరపు లక్ష్మీదేవి జ్యోతిని వెలిగించి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎపిఎం బుజ్జమ్మ మాట్లాడుతూ మండలంలో 564 సంఘాలలోని 5774మంది మహిళలకు రూ.4కోట్ల 42లక్షల చెక్కును మండల ఎంపిపి గ్రూప్ సభ్యులకు అందజేశారని తెలిపారు. మూడు విడతలలో రూ.7కోట్ల 72లక్షలు



మర్రిపాడులో...

మహిళలు లబ్ధిపొందారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం జగనన్న తోడు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, జగనన్న గోరుముద్ద, నాడు-నేడు ఇలాంటి ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాగే ప్రతి మహిళ పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మండలంలోని పొదుపు సభ్యులు చిన్నచిన్న పరిశ్రమలు స్థాపించి సుస్థిరమైన జీవనోపాధిని కల్పించుకోవాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ బొర్రా సుబ్బిరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, నాయకులు గంగవరపు శ్రీనివాసులు నాయుడు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ మస్తాన్ ఖాన్, చిలకపాడు మర్రిపాడు గ్రామ సర్పంచ్‌లు సిద్ధంరెడ్డి రమాదేవి, షేక్ బీబీజాన్, వైఎస్ఆర్ క్రాంతిపథం సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గొన్నారు.